# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10.01.2019.**

## కిడ్నాప్ కేసును తక్కువ సమయంలో ఛేదించిన టూటౌన్ పోలీసులు
## నలుగురు నిందితులు అరెస్ట్

విజయవాడ టూటౌన్‌లో ది.09.01.2019న రాత్రి ఒక వ్యక్తిని అపహరించిన సంఘటన పోలీసుల దృష్టికి రాగానే వెంటనే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 4 గంటల వ్యవదిలో కిడ్నాపర్లను అదుపులోకి తీసుకొని కేసును చాకచక్యంగా ఛేదించడం జరిగింది.

ది.09.01.2019న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ప్రత్తి వెంకట సత్యప్రకాష్ అనే వ్యక్తి కిడ్నాప్ అయ్యినట్లు కిడ్నాప్‌కు గురి అయ్యిన సత్యప్రకాష్ పెద్దనాన్న అయిన చల్లా మల్లి కార్జునరావు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళకు చెందిన ప్రత్తి వెంకట సత్యప్రకాష్ అపరాల వ్యాపారం చేస్తూ 7 సంవత్సరాలుగా ప్రయివేటుగా ఫైనాన్స్ వ్యాపారం చేస్తుండగా. సత్యప్రకాష్‌కు సుమారు 6 నెలల క్రితం వివాహం అయినది ఇతను తల్లిదండ్రులతో పిడుగురాళ్ళ పట్టణంలోని గాయంత్రిటవర్స్‌లో నివాసం ఉంటుండగా, సత్యప్రకాష్ పిడుగురాళ్ళలోని కొంతమంది దగ్గర 2 కోట్లు రూపాయిలు వడ్డీలకు తీసుకుని వాటికి తన సొంత డబ్బులు 30 లక్షలు కలిపి తనకు తెలిసిన ఉద్యోగులకు, వ్యాపారులకు అధిక వడ్డీలకు ఇచ్చి ఫైనాన్స్ వ్యాపారం చేస్తుండగా తనకు వడ్డీ వ్యాపారంలో నష్టం రాగా సత్యప్రకాష్ ది.14.10.2018న గురజాల కోర్టులో ఐ.పి పిటీషన్‌ను దాఖలు చేయడం జరిగింది. దానితో సత్యప్రకాష్‌కు డబ్బులు ఇచ్చిన సుమారు 15 మంది గురజాల సివిల్ కోర్టులో సత్యప్రకాష్ వ్రాసి ఇచ్చిన ప్రామశరి నోట్లమీద దావా వేయగా వారిలో పిడుగురాళ్ళకు చెందిన తిరుపతి రావుకు -15 లక్షలు, సత్యన్నారాయణకు-35 లక్షలు, నరసింహారావుకు-16 లక్షలు ఇవ్వవలసి ఉండగా సత్యప్రకాష్‌ను పై ముగ్గురు వారికి ఇవ్వవలసిన నగదును గురించి ఒత్తిడి చేయుచుండగా, సత్యప్రకాష్ వారిని తప్పించుకుని విజయవాడ, జెండా చెట్టు సెంటర్, ఇస్లాంపేటలో నివాసం ఉంటున్న తన పెద్దనాన్న అయిన చల్లా మల్లికార్జున రావు ఇంటికి వచ్చి తలదాచుకోవడం జరిగింది.

ఈ క్రమంలో సత్యప్రకాష్ గురించి వెతుకుతున్న పై ముగ్గురు నిందితులు విజయవాడలో తన పెద్దనాన్న ఇంటివద్ద ఉన్నాడనే సమాచారంతో కొల్లి తిరుపతి రావు(42), యోసూరి సత్యన్నారాయణ(46), ఉన్నా నరశింహారావు(36)లు పథకం ప్రకారం వీరు ముగ్గురు ది.9.01.2019న పథక రచనలో భాగంగా విజయవాడ, ఇస్లాంపేట, జెండా చెట్టురోడ్డులో పాతటైర్లు పంక్చర్ వేసే షాపు దగ్గర నిలుచున్న సత్యప్రకాష్‌ను పై ముగ్గురు ఎపి07డియు8288 నెంబరుగల షిఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ అయిన అన్నారపు గంగాధర్(28)తో కలసి బలవంతంగా కారులో ఎక్కించుకుని పిడుగురాళ్ళ తీసుకుని వెళ్ళడం జరిగింది. సత్యప్రకాష్‌ను కిడ్నాప్ చేసిన విషయం వెంటనే తన పెద్దనాన్న టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది.

కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టడం జరిగింది. దర్యాప్తులో భాగంగా సత్యప్రకాష్ పెద్దనాన్న ఇచ్చిన సమాచారంతో నిందితులు గురించి అచూకీ తెలుసుకుని ది.10.01.2019న రాత్రి 2 గంటల సమయంలో నిందితులైన 1) కొల్లి తిరుపతి రావు(42), 2) యోసూరి సత్యన్నారాయణ(46), 3) ఉన్నా నరశింహారావు(36) మరియు కారు డ్రైవర్ అయిన 4) అన్నారపు గంగాధర్(28)లను అదుపులోకి తీసుకుని కిడ్నాప్ కేసును ఛేదించి కిడ్నాప్‌కు ఉపయోగించిన ఎపి07డియు8288 నెంబరుగల షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--